# పేదింట కాంతులు వేదజల్లడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



❖ 701 మంది లబ్ధిదారులకు రూ.7.02కోట్ల విలువైన కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

**దశ సూర్యాపేట ప్రతినిధి :** రాష్ట్రప్రభుత్వం పేదింటి అడబిడ్డల కుటుంబాలకు వెలుగులు నింపాలనే సంకల్పంతో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సూర్యాపేట శాసన సభ్యులు జగదీశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని 701 మంది లబ్ధిదారులకు రూ.7.02కోట్ల విలువైన కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వైస్ చైర్మన్లు గట్టు శ్రీనివాస్, షఫీ ఉల్లా, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం అభివృద్ధికి రూ. 2.15 కోట్ల వరాలు

❖ పలు పనులకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపన



**దశ, ఇబ్రహీంపట్నం:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అభివృద్ధి పనుల పరంపరను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఇబ్రహీంపట్నం మండల అభివృద్ధిలో మరో చారిత్రాత్మక ఘట్టం నమోదైంది. మండల పరిధిలోని నెర్రపల్లి, దండుమైలారం, ముక్కునూర్ మరియు పోల్కంపల్లి గ్రామాలలో మొత్తం రూ. 2 కోట్ల 15 లక్షల భారీ అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గారు అధికారికంగా శ్రీకారం చుట్టారు. నియోజకవర్గ మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ఈ నిధులతో సి.సి. రోడ్లు, అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సదుపాయాల మెరుగుదల మరియు విద్యాసంస్థల్లో అదనపు వసతుల కల్పన వంటి పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపించి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని స్పష్టం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.

## టీ సేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం



**దశ, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్న టీసేవ కేంద్రాల ఏర్పాటుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టీ సేవ సెంటర్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పాన్ కార్డు, ఆధార్ కార్డు, కరెక్షన్, విమాన, బస్సు, ట్రైన్ టికెట్ల బుకింగ్స్, బ్యాంక్ మనీ ట్రాన్స్ ఫర్ వంటి 100కు పైగా ప్రభుత్వ పరీక్షలకు వెయ్యికి పైగా ఉపాధి అవకాశాలున్న స్కిల్ డెవలప్ మెంట్ కోర్సుల్లో అన్ లైన్ శిక్షణ సేవలను అందించడం ద్వారా ఉపాధి పొందవచ్చు నని ఆయన పేర్కొన్నారు. అసక్తిగల అభ్యర్థులు మే 5లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. క్రొత్త పాన్ కార్డులు అప్లై, కరెక్షన్ చేయవచ్చు, బస్సు, ట్రైన్, విమాన టికెట్స్ బుకింగ్స్, బ్యాంకు మనీ ట్రాన్స్ ఫర్లు, ఆధార్ ఆధారిత పేమెంట్ సిస్టం, మైక్రో ఏటీఎం సేవలు, కాష్ డిపోసిట్స్, హెల్త్, బైక్, కార్ ఇన్సూరెన్స్, బిల్లుల చెల్లింపులు, 1000 కి పైగా కేంద్రప్రభుత్వ సంస్థ ఆమోదిత స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణా తరగతుల కు నమోదు కేంద్రం , 500 కి పైగా కేంద్రప్రభుత్వ సంస్థ ఆమోదిత స్కిల్ టెస్ట్ సర్టిఫికేషన్ కొరకు నమోదు కేంద్రం, 100 కి పైగా ప్రభుత్వ పరీక్షలకు మాక్ టెస్ట్ లకు నమోదు కేంద్రం, టీ సేవ ప్రతి సంవత్సరం టీ సేవ ఆన్‌లైన్ స్కిల్ కేంద్రాల ద్వారా 15 లక్షలకు పైగా విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు 1000కి పైగా ఉపాధి అవకాశాలు గల స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించనుంది. ఆన్ లైన్ సేవలు వినియోగదారులకు అందించడంతో పాటు ఆన్ లైన్ లో వివిధ సేవలను అందించడం ద్వారా అభ్యర్థులు స్వయం ఉపాధి పొందే వీలుంది. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునేందుకు వెబ్ సైట్: www.tsevaonline.com ఫోన్: 8179955744 సంప్రదించాలని కోరారు.

## కవితక్క నూతన పార్టీ ఆవిర్భావ సభకు భారీగా తరలిన శ్రేణులు

❖ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్న కప్పాటి పాండురంగా రెడ్డి



**దశ, మహేశ్వరం :** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితక్క నేతృత్వంలో ఏర్పాటు కానున్న నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుండి జనప్రవాహం కదిలింది. మేడ్చల్ జిల్లా మునిరాబాద్‌లో శనివారం జరుగుతున్న ఈ చారిత్రక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచేందుకు నియోజకవర్గంలోని తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా మహేశ్వరం శ్రేణులకు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మరియు యువజన విభాగం నాయకుడు కర్నాటి చంద్రకాంత్ జెండా ఊపి పయనాన్ని ప్రారంభించారు. కార్యకర్తల నినాదాలతో నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ.. నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే కవితక్కకు పేద ప్రజల పూర్తి అండదండలు, ఆశీస్సులు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయిలో ప్రజాభిప్రాయాలను సేకరించిన తర్వాత, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ఈ నూతన (టిఆర్ఎస్) పార్టీని ఏర్పాటు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కవితక్క రాష్ట్ర పగ్గాలు చేపట్టి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన నాయకుడు కర్నాటి చంద్రకాంత్‌తో పాటు రాయకంటి జగన్, శివరామకృష్ణ, ఇందిరమ్మ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహాల పునఃప్రతిష్ఠ, ధ్వజస్తంభం ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట మండల పరిధిలోని తాళ్ల ఖమ్మంపహాడ్ గ్రామంలో జరుగుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల పున ప్రతిష్ట, నూతన ధ్వజస్తంబ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి ఆశీర్వచనం ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డికి స్వాగతం పలికారు. సీతారాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రతిఇంటా సంతోషాలు విరజిల్లాలని జగదీశ్ రెడ్డి స్వామివార్లను వేడుకున్నారు.



## ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి కృషి చేస్తా

❖ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సూర్యాపేట ప్రెస్ క్లబ్ కమిటి

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా సూర్యాపేట జర్నలిస్టులు ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిని శనివారం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు అంతా ఏకతాటిపై ఉంటూ తమకు కావలసిన వాటిని సాధించు కోవాలని సూచించారు. తమకి అవసరం అయిన వాటిని అందిపుచ్చుకొని ప్రజలకు చేరాల్సిన సంక్షేమ పథకాలు అందించటంలో కృషి సల్పాలని కోరారు. ప్రస్తుతం జర్నలిస్టులకు అత్యవసరంగా కావలసింది ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం అని, అందుకోసం అవకాశం వచ్చినప్పుడు తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈసమయంలో ఎమ్మెల్యేని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జే వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఐతగాని రాంబాబు, కోశాధికారి తల్లాడ చందన్, సీనియర్ జర్నలిస్టు మిక్కిలినేని శ్రీనివాస్ రావు, బొజ్జ ఎడ్వర్డ్, బుక్క రాంబాబు, ఊటుకూరి రవీందర్, అమరగాని నాగేందర్, రెబ్బ విజయ్, ఉయ్యాల నర్సయ్య, పెనుగొండ మల్లిఖార్జున్, మామిడి శ్రావణ్, మామిడి శంకర్, కంచర్ల సురేందర్, అజయ్, జంపాల ఉపేందర్, తండ వెంకన్న, వెంకన్న తదితరులు ఉన్నారు.




## దివ్యాంగులు, మహిళలు ఆత్మవిశ్వాసంతో తమ స్వశక్తితో ముందుకుసాగాలి

**దశ సూర్యాపేట ప్రతినిధి :** దివ్యాంగులు, మహిళలు ఆత్మవిశ్వాసంతో తమ స్వశక్తితో ఇంకా అభివృద్ధి చెందాలని, అంగన్వాడి మహిళలకు అందించిన 5జి స్మార్ట్ ఫోన్లతో నైపుణ్యాన్ని పెంచుకొని వాటి ద్వారా చిన్న పిల్లలకు ఆటలు, పాటలు, రైమ్స్ నేర్పించాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ లు అన్నారు. శనివారం దివ్యాంగులు, వయోవృద్ధులు & ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారిత శాఖ, తెలంగాణ దివ్యాంగులు సహకార సంస్థ ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో దివ్యాంగుల రెట్రో ఫిట్మెంట్ స్కూటీలు, అంగన్వాడీ టీచర్లకు 5G స్మార్ట్ ఫోన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉల్లా, సంక్షేమ అధికారి కె. నరసింహరావు, అధికారులు, సిడిపివో, అంగన్వాడీ సూపర్ వైజర్స్, జిల్లా ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## వేడిదెబ్బలపై అవగాహన , జాగ్రత్తలు తప్పనిసరి

❖ మెడికల్ ఆఫీసర్ ప్రియాంక



**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్‌లో వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వేడిదెబ్బల నుంచి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక సూచించారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున నిర్లక్ష్యం చేస్తే ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల వరకు ఎండ తీవ్రంగా ఉండే సమయం కావడంతో అత్యవసరం తప్ప బయటకు వెళ్లకూడదని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు మరింత జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. శరీరంలో నీటి లోపం రాకుండా తరచూ నీరు తాగడం, మజ్జిగ, కొబ్బరి నీరు, పండ్ల రసాలు తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు గొడుగు, టోపీ వాడటం, తేలికపాటి లైట్ కలర్ దుస్తులు ధరించడం ద్వారా కొంతవరకు రక్షణ పొందవచ్చని తెలిపారు.

అలాగే మద్యం, టీ, కాఫీ, సాఫ్ట్ డ్రింక్స్ వంటి పానీయాలను అధికంగా తీసుకోవడం వల్ల డీహైడ్రేషన్ పెరిగే ప్రమాదం ఉందని, వీటిని తగ్గించాలని సూచించారు. ఎండలో ఎక్కువసేపు తిరగడం, బిగుతైన బట్టలు ధరించడం వంటి అలవాట్లు పూర్తిగా నివారించాలని అన్నారు. వాహనాల్లో చిన్నపిల్లలను ఒంటరిగా వదిలేయడం కూడా ప్రమాదకరమని హెచ్చరించారు. వేడిదెబ్బ లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని డాక్టర్ ప్రియాంక తెలిపారు. తలనొప్పి, తల తిరగడం, శరీరం ఎక్కువగా వేడెక్కడం, చెమటలు ఆగిపోవడం, మూర్ఛ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి నీరు ఇవ్వడం, అవసరమైతే సమీప ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసినప్పటికీ ప్రజలు స్వయంగా జాగ్రత్తలు పాటించడమే ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకుంటే వేడిదెబ్బల ప్రమాదాన్ని పూర్తిగా తగ్గించుకోవచ్చని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతుల్లోనే ఉందని డాక్టర్ ప్రియాంక తెలిపారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం హర్షణీయం




**దశ సూర్యాపేట ప్రతినిధి :** ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ అధికారికంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్యవైశ్య పొలిటికల్ జేఏసీ జిల్లా చైర్మన్ మాజీ మున్సిపల్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్తా ల చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదితలక్షాధి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు, కలకోట లక్ష్మయ్య లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తరతరాలుగా ఆర్యవైశ్యులు తమ కులదేవతగా పూజలు చేస్తున్న వాసవి మాత జయంతిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గౌరవం కల్పించడం పట్ల వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి మండలికి ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత గుప్తాకి ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేట జిల్లాలోని ప్రతి మండలంలో కూడా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ నెల 26వ తేదీన సూర్యాపేట జిల్లాలో అధికారికంగా నిర్వహించే వాసవి మాత జయంతి కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ లో పట్టణ ప్రజలు భాగస్వాములు కావాలి

❖ బైక్ ర్యాలీనీ ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** జాతీయ స్థాయిలో పారిశుద్ధ్య విధానంపై కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్ 202526 కార్యక్రమములో సూర్యాపేట మున్సిపాలిటీ పాల్గొనడం జరుగుతుంది అని ఇట్టి కార్యక్రమములో ప్రజలు బాగుస్వాములు అయ్యి సూర్యాపేటను ముందుంచుటకు పట్టణ ప్రజలు సహకరించాలి అని మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. శనివారం రోజున అవగాహన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ అధికారులు, సిబ్బందితో బైక్ ర్యాలీ నిర్వహించు కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఇట్టి ర్యాలీ మున్సిపల్ కార్యాలయం ముందు నుండి పిఎస్ఆర్ సెంటర్ రాఘవ ప్లాజ్, శంకర్ విలాస్ నుండి కొత్త బస్టాండ్ తిరిగి మహాత్మ గాంధీ విగ్రహం నుండి రైతు బజారు ముందు గల అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మానవ హారం నిర్వాంచారు. ప్రజలు తమ ఇండ్ల నుండి వెలుబడు చెత్తను తడి పొడి, హానికరం చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ కి వాహనాలకు అందివ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి. ఎచ్. హన్మంత రెడ్డి, వైస్ చైర్పర్సన్ యం. డి. షఫీ ఉల్లా, కౌన్సిలర్లు సంద్ర పాటి విజయ్ కుమార్, వల్దాసు లక్ష్మి శ్రీనివాస్, బానోత్ సైదులు, గండూరి రమేష్, మున్సిపల్ ఇఇ కిరణ్, డిఇ సత్యారావు, మేనేజర్ బుచ్చి బాబు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఓ సోమయ్య ఆర్పో కళ్యాణి, గౌసుద్దిన్, ఎస్.ఎస్.ఆర్. ప్రసాద్ ఇతర సిబ్బంది, వార్డు అధికారులు పాల్గొన్నారు.

జ్వాల దశ
నిజం.. నిర్భయంగా..
ఆదివారం 26-04-2026
ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
ఖమ్మం: వైరా | సత్తుపల్లి | పాడేరు | మధిర
భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట
WWW.DASHANEWS.COM

# ప్రజల ముంగిట మంత్రి పొంగులేటి

- పాలేరు నియోజకవర్గంలో ప్రజాదర్బార్
- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం
- నేరుగా ప్రజలతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**దశ, ఖమ్మం ప్రతినిధి:** నేలకొండపల్లి మండలంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు పాలేరు నియోజకవర్గంలో వినూత్నంగా చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని శనివారం రాయిగూడెం క్లస్టర్ పరిధిలో నిర్వహించారు. రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి పొంగులేటి ముఖాముఖి భేటీ అయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి సరైన వేదిక లేక ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు వింటున్నారని మంత్రి తెలిపారు. "ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదని, నిరంతరం జరిగే ప్రక్రియని, మీ కష్టాలను వినే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది కాబట్టే ధైర్యంగా మీ మధ్యకు రాగలుగుతున్నామని పేర్కొన్నారు, ప్రజా దర్బార్‌ను కేవలం సభలా కాకుండా, ప్రతి పంచాయతీకి ఒక క్లాస్‌రూమ్ కేటాయించి అధికారులను కూర్చోబెట్టడం ద్వారా సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. స్పాట్‌లోనే పరిష్కరించే వీలున్న సమస్యలను వెంటనే తేల్చేయాలని, మిగిలిన వాటికి వారం, నెల, మూడు నెలల చొప్పున గడువు నిర్ణయించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునిల్‌దత్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## వాహన తనిఖీలు నిర్వహించిన డిఎస్పి రవీందర్ రెడ్డి

**దశ, మణుగూరు:** జిల్లాఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు మణుగూరు పట్టణంలో శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన తనిఖీల్లో డిఎస్పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ప్రతి వాహనాన్ని తనిఖీలు నిర్వహించి, సీట్ బెల్టు, మద్యం తాగి డ్రైవింగ్ చేస్తున్న వారిని గుర్తించి పరీకషలు నిర్వహించారు. మద్యం తాగి వాహనం నడుపుతున్న వారిని అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ చేశారు. డ్రైవింగ్ చేసే సమయంలో కనీస జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం చట్టరిత్యా నేరమన్నారు. ప్రమాదాలు జరగడానికి ఏమాత్రం అవకాశం ఇవ్వకూడదన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ పెట్టు ద్విచక్ర వాహనం నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సీఐ నాగబాబు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేముసైతం మిత్రమండలి ట్రస్ట్ వితరణ



**దశ, మణుగూరు :** మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం మణుగూరు మండలం కొండాయిగూడెం ప్రాంతానికి చెందిన బోయిల్ల నరసింహారావు (55) అనారోగ్యంతో మరణించారు. వీరిది నిరుపేద కుటుంబం అని తెలిసి మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ స్పందించి ట్రస్ట్ ద్వారా నరసింహారావు కుటుంబ సభ్యులకు 3000/ రూపాయలు దహన సంస్కరాల కోసం వితరణగా అందచజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగా శ్రీనివాస్ రావు, ట్రస్ట్ సభ్యులు P.జగన్ మోహన్, తమ్మిశెట్టి వాసు, చిందుకూరి రామారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- బీఆర్ఎస్ పార్టీ నాయకులకు విజ్ఞప్తి

**దశ, ఖమ్మం:** బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా ఈనెల 27న జిల్లా వ్యాప్తంగా జరిగే పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ రావు కోరారు. బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు, కేటీఆర్ ఆదేశం మేరకు ఈనెల 27న గ్రామ, మండల, పట్టణ మరియు జిల్లా స్థాయిలో పార్టీ జెండా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అన్ని గద్దెలకు, జెండా పైపులకు కొత్తగా రంగులు వేయాలి. కొత్త జెండాలు వాడాలి. గద్దెలు లేనిచోట అవకాశం ఉంటే కొత్త గద్దెలు నిర్మించి జెండా ఆవిష్కరణ జరగాలి. జెండా ఆవిష్కరణ అనంతరం కార్యక్రమ వివరాలు, ఫోటోలు జిల్లా పార్టీ ఆఫీసు కు పంపగలరని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జిలు, మండల పార్టీ అధ్యక్షులు, నగర పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, కార్పొరేటర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, నగర పార్టీ నాయకులు, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మండల నాయకులు, ఉద్యమకారులు, మహిళా నాయకురాళ్ళు, రైతు నాయకులు, విద్యార్థి యువజన నాయకులు, గ్రామ నాయకులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు మనవి.



## రేగా వారి ప్రదానం వేడుకకు హాజరైన మాజీ జెడ్పిటిసి

**దశ, కరకగూడెం:** ఈ రోజు కరకగూడెం మండలం సమ్మత్ బట్టుపల్లి గ్రామంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు & మాజీ శాసనసభ సభ్యులు రేగా కాంతారావు సోదరుడు రేగా సత్యనారాయణ కాళికా (మాజీ MPP) దంపతుల కుమార్తె "శ్వేత హారికిరణ్" ల ప్రదానం వేడుకకు హాజరై కాబోయే నవ వధువునీ అక్షింతలు వేసి ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియచేసిన బూర్గంపాడు మండలం మాజీ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత గారు, వారితో పాటు మాజీ శాసన సభ్యులు & జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సుధారాణి దంపతులు, BRS పార్టీ పినపాక మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**దశ, అశ్వాపురం (భద్రాద్రి కొత్తగూడెం) :** అశ్వాపురం మండలం మారెళ్ళపాడు గ్రామంలో కొనసాగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అధికారులతో సమీక్షించి, పనులను నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు సాగునీరు సమృద్ధిగా అందించేందుకు ఈ ప్రాజెక్ట్ ఎంతో కీలకమని పేర్కొంటూ, రైతుల సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ప్రాంతీయ వ్యవసాయాభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఓరుగంటి బిక్ష్మయ్య సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, ఊసా అనిల్ కుమార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి , సర్పంచ్ లు యేనిక ఉషారాణి, తెల్లం నాగమణి, మచ్చా నరసింహ రావు, సబ్కా పిచ్చయ్య, నాయకులు మాదినేని రాంబాబు, తుక్కాని మధుసూదన్ రెడ్డి, లంకమల్ల కొండలరావు, తూము వీరరాఘవులు, బరాజు సంపత్ కుమార్, బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ, Md. శర్ఫుద్దీన్, యేనిక రవి, సోడే వెంకటేశ్వర్లు, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, రావులపల్లి వెంకటనర్సయ్య, నూకల సంపత్, గుండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**దశ, బూర్గంపాడు:** బూర్గంపాడు మండల పరిధిలోని వేపలగడ్డ, సందెల్ల రామాపురం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశాల్లో శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా గ్రామాలకు చెందిన తాటి సరోజిని, పెద్దోజు అనూషలకు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఏం పాపం చేసావమ్మా...

- ఆరునెలల పసి గుడ్డును స్మశాన వాటికలో వదిలేసిన అభాగ్యతల్లి
- స్థానికులను కంటతడి పెట్టించిన హృదయ విధాకర ఘటన

**దశ, మణుగూరు:** రోజురోజుకు మానవ సంబంధాలు మంట గలిసి పోతున్నాయి. కన్న ప్రేమకు కళంకం తెచ్చే విధంగా కన్న తల్లులు కసాయిల్లా మారిపోతున్నారు. సభ్య సమాజం సిగ్గుపడేలా వారి ప్రవర్తన ఉంటుంది. కన్న ప్రేమకు మించినది ఈ లోకంలో ఏదీ లేదు అంటారు చాలా మంది. కానీ కొందరు మాత్రం నవజాత శిశువుల పట్ల అత్యంత కర్కశంగా వ్యవహరిస్తున్నారు. కన్నవారే తమ పేగు బంధాన్ని తెంపుకుని తమ పసికందుల ను నిస్సహాయ స్థితిలో వదిలివేస్తున్న సంఘటనలు నిత్యం కోకొల్లలుగా వార్తల్లో నిలుస్తున్నాయి.

తాజాగా అటువంటి మరో దారుణ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం మణుగూరు మండలం గుట్ట మల్లారం స్మశాన వాటిక లో చోటుచేసుకుఆరు నెలల పసి పిండాన్ని వదిలివేసిన హృదయవిదారక ఘటన స్థానికులను కన్నీళ్లు పెట్టించింది. ఏ తల్లి కన్న బిడ్డో.. క్షణికావేశంలో చేసినా ఆ తల్లి తప్పో లేక ఏ కాంమాంధుడి చేతిలో మోసపోయిందే తెలియదు కాని నవ మాసాలు మోయాల్సిన పసి గుడ్డు( ఆడ) అడ్డు తొలగించుకోవాలనుకున్నారు. అభం శుభం తెలియని ఆరు నెలల పిండాన్ని శనివారం వైకుంఠధామం వదిలివెళ్లారు.

## తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేసుకోండి

**దశ, కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ సహాయ అధికారి తాతారావు జిల్లాలో భూమి కలిగిన రైతులందరూ తప్పనిసరిగా రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. రైతులు రిజిస్ట్రేషన్ ద్వారా ప్రత్యేక ఐడి నంబర్ పొందాలని తెలిపారు. భవిష్యత్తులో రైతు భరోసా, రైతు బీమా, పీఎం కిసాన్ వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడానికి ఈ రిజిస్ట్రేషన్‌ను ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటుందని చెప్పారు. అలాగే ప్రత్తి, వరి కొనుగోలు, పంట రుణాలు మరియు ఇతర వ్యవసాయ సేవలకు ఇది కీలకమని వివరించారు.

రైతు రిజిస్ట్రేషన్ ద్వారా రైతులు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నేరుగా పొందవచ్చని, పంట కొనుగోలు, రుణాల మంజూరు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ కోసం ఆధార్ కార్డు, భూమి పట్టా పాసుబుక్ మరియు ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. రైతులు తమ గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి (AEO) వద్ద లేదా సమీప మీసేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఏప్రిల్ 22 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ జరుగుతున్నందున, రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని గడువులోగా రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

- జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్, నియోజకవర్గ మాజీ ఇంచార్జి మానె రామకృష్ణ

**దశ, చర్ల:** మే 1 వ తేదిన దుమ్ముగూడెంలో జరిగే ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని జిల్లా నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మరియు మాజీ నియోజకవర్గ ఇంచార్జ్ మానె రామకృష్ణలు కోరారు. చర్ల పట్టణంలో శనివారం మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మే 1 న దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరంలో నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ రేగ కాంతారావు పాల్గొంటున్నారని, కావున చర్ల మండలం నుండి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాతని రాము, సయ్యద్ అజీజ్, ఎడ్ల రామదాసు, నియోజకవర్గ యువజన నాయకులు కాకి అనిల్, BC సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వర్ రావు, యువజన నాయకులు తడికల బుల్లెబయి, గడంశెట్టి కిషోర్, పసికంటి సంతోష్, వంకాయల వినోద్, ఎన్నమూరి సృజన్, కుక్కడపు సాయి, సాంబశివరావు, శ్యామల రామారావు, ఎస్టీ సెల్ సెక్రటరీ కారం కన్నారావ్, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

